

పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థుల పరీక్షల ఫీజు గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు డీఈవో రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 20లోగా రూ.125 చెల్లించాలని తెలిపారు. 21 నుంచి 29 వరకు రూ.50, వచ్చేనెల 2 నుంచి 11వ తేదీ వరకు అపరాధ రుసుము రూ.200, ఆఖరి అవకాశంగా 15 నుంచి 29 వరకు అపరాధరుసుము రూ.500 చెల్లించాలని తెలిపారు.



గోపాల్‌పేట్ మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న డీఈవో రాజు

'పది'లో వంద శాతం
ఉత్తీర్ణత సాధిస్తాం

- పరీక్షల నిర్వహణ కోసం 64 కేంద్రాల ఏర్పాటు
- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

నాగిరెడ్డిపేట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరం మార్చిలో జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ మోడల్ స్కూల్లో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలో 95శాతం ఉత్తీర్ణత సాధించామని, ఈసారి ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 10 లోగా విద్యార్థులకు వంద శాతం సిలబస్ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం 64 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 12,126 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల కోసం ఫీజులు చెల్లించారని ఆయన తెలిపారు. పరీక్ష ఫీజుల చెల్లింపు గడువు ఈనెల 13 వరకే ఉండగా ప్రస్తుతం ఈ గడువును ఈనెల 20 వరకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎంఈవోలు లేక 25 మండలాల్లోనూ ఆయా మండలాల హైస్కూల్ ల హెడ్మాస్టర్లకు ఎఫ్ఏసీ ఇన్‌చార్జీ ఎంఈవోల బాధ్యతలను అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎంఈవోలు సక్రమంగా విధులు నిర్వహించకుంటే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ పాల్గొన్నారు.

బండి భద్రం

- చలికాలంలో తరచూ వాహన సమస్యలు
- గుర్తించి పరిష్కరించుకుంటే మేలు
- వాహనదారులకు మెకానిక్‌ల సూచనలు 6



పత్తి రైతుకు.. కపాస్ కష్టం!

అధిక వర్షాలు, యూరియా కొరతతో ఇప్పటికే పత్తి దిగుబడి తగ్గింది. పండిన కొద్దిపాటి పంటను అమ్ముకోవాలన్నా సీసీఐ విధించిన సవాలక్ష నిబంధనలు రైతులను కలవరపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర దక్కాలంటే తప్పని సరిగా సీసీఐకే విక్రయించాల్సి ఉండగా సీసీఐ ఈ ఏడాది పత్తి విక్రయాలకు కపాస్ కిసాన్ యాప్‌ను అమలులోకి తెచ్చింది. రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అందులో సాగు భూమి, పట్టాదారు పాసు పుస్తకాల వివరాలతో ఫోన్ నెంబరు నమోదు చేయాలి. ఆ తర్వాత పత్తి విక్రయానికి స్లాట్‌బుక్ చేసుకోవాలి. దీనిపై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు అవగాహన కల్పించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

- కపాస్ యాప్‌పై అవగాహన కల్పించని అధికారులు
- యాప్ ఇన్‌స్టాల్, స్లాట్ బుకింగ్ తెలియక పత్తి రైతుల ఇబ్బందులు
- కౌలు రైతులు పండించిన పత్తి కొనుగోళ్లపై స్పష్టత కరువు
- జిల్లాలో 31వేల ఎకరాల్లో పత్తి సాగు
- 7 సీసీఐ కేంద్రాల్లో కొనుగోళ్లు

కామారెడ్డి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలు, యూరియా కొరతతో ఇప్పటికే పత్తి దిగుబడి తగ్గింది. పండిన కొద్దిపాటి పంటను అమ్ముకోవాలన్నా సీసీఐ విధించిన సవాలక్ష నిబంధనలు రైతులను కలవరపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర దక్కాలంటే తప్పని సరిగా సీసీఐకే విక్రయించాల్సి ఉండగా సీసీఐ ఈ ఏడాది పత్తి విక్రయాలకు కపాస్ కిసాన్ యాప్‌ను అమలులోకి తెచ్చింది. రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అందులో సాగు భూమి, పట్టాదారు పాసు పుస్తకాల వివరాలతో ఫోన్ నెంబరు నమోదు చేయాలి. ఆ తర్వాత పత్తి విక్రయానికి స్లాట్‌బుక్ చేసుకోవాలి. దీనిపై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు అవగాహన కల్పించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

రైతులకు అవగాహన కరువు

కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు, జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నా సీసీఐ మాత్రం యాప్‌తోనే కొనుగోళ్లు జరుపుతామని తేల్చి చెప్పింది. ఈ ప్రక్రియపై సీసీఐ వ్యవసాయ శాఖకు చెందిన ఏఈవో, ఏవోలకు శిక్షణ ఇచ్చారు. అయితే శిక్షణ తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదు. ప్రతీ 5 వేల ఎకరాలకు ఓ రైతువేదిక అందుబాటులో ఉండి అక్కడ ఏఈవోలను నియమించినా కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు శిక్షణ ఇవ్వలేదు. మార్కెటింగ్ శాఖ కూడా రైతులకు అవగాహన కల్పించలేదు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులపై ఆదాయం పెరుగుతున్నా మార్కెటింగ్ కమిటీలు కూడా రైతుల శిక్షణకు కనీస చర్యలు కూడా తీసుకోలేదు. గతంలో గ్రామాల్లో రైతులకు రైతు చైతన్యయాత్ర పేరుతో సాగులో వస్తున్న సాంకేతిక విధానాలు, మార్కెటింగ్ వసతులపై అవగాహన కల్పించే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు శిక్షణ, అవగాహన కల్పించేందుకు రైతు వేదికలను నిర్మించిన ఫలితం లేకుండా పోతోంది. ఇప్పటికైనా వ్యవసాయ మార్కెట్ శాఖలకు కపాస్ కిసాన్ యాప్‌పై కనీస అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

మొరాయిస్తున్న సిగ్నల్ సమస్య

పత్తి పంటను ఎక్కువగా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలైన మద్నూర్, బిచ్కుంద, (మిగతా 8లో..)


నాటుకోళ్ల కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్వో

నాటు కోళ్ల పెంపకాన్ని
పరిశీలించిన డీఆర్వో

ఎల్లారెడ్డి రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని ఆజామాబాద్‌లో నాటు కోళ్ల పెంపకాన్ని డీఆర్వో సురేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో నాటు కోళ్లకు మంచి డిమాండ్ ఉందని గుర్తించి గత 45 రోజుల క్రితం మహిళా సంఘం సభ్యులకు అదనపు ఆదాయం వస్తుందన్న ఉద్దేశ్యంతో మహిళా సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి రూ.20కోట్ల యూనిట్ ఇచ్చామన్నారు. మహిళలు నాటు కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం అన్నాసాగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సుధీర్, అదనపు డీఆర్డీవో విజయలక్ష్మీ, డీపీఎం సురేష్, ఏపీఎం రాంనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు
ఆర్టీసీ స్పెషల్ బస్సులు

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన యాదగిరి గుట్ట, స్వర్ణగిరికి ప్రతీ ఆదివారం స్పెషల్ బస్సులు నడపనున్నట్లు డీఎం దినేష్ తెలిపారు. ఈనెల 16న ఉదయం 6.30కు డీలక్స్ బస్సు కామారెడ్డి నుంచి బయలుదేరి దోమకొండ, బీబీపేట, దుబ్బాక, సిద్దిపేట మీదుగా యాదగిరి గుట్టకు ఉదయం 10 గంటలకు చేరునని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటలకు బయలుదేరి స్వర్ణగిరికి 1.30కు చేరుకుని తిరిగి 3 గంటలకు కామారెడ్డికి బయలుదేరునని తెలిపారు. బస్సు టికెట్ పోను పెద్దలకు రూ.300, పిల్లలకు 150, దోమకొండ, బీబీపేట నుంచి పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.125, దుబ్బాక నుంచి పెద్దలకు 200, పిల్లలకు రూ.100 బస్సు టికెట్ ఉంటుందని తెలిపారు.


కామారెడ్డిలో కురుస్తున్న మంచు

వణికిస్తున్న చలి

- జిల్లాలో అమాంతంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- మూడు మండలాల్లో 9.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- ఉదయం నుంచే చెలరేగుతున్న చల్లటి గాలులు
- వైరల్ జ్వరాల భారిన పడుతున్న ప్రజలు

కామారెడ్డి టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. జిల్లాలో సరాసరి 11 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదు అవుతుందంటే ఏ స్థాయిలో చలి తీవ్రత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. చలికి తోడు చల్లటి గాలులు వీస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రతతో వైరల్ ఫీవర్ భారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. తీవ్రమైన దగ్గు, జలుబు, కొందరికి కండ్ల కలక భారిన పడుతున్నారు. పొడిదగ్గు రోజుల తరబడి ఇబ్బందులకు గురి చేయడంతో వైద్యులను సంప్రదిస్తున్నారు. ఉదయం నుంచే చల్లటి గాలులు వీస్తున్నప్పటికీ ఎండ ఉండడంతో కొద్ది మేర ఉపశమనం కలుగుతోంది. ఇక సాయంత్రం 5 గంటలు దాటిందంటే చలిపులిలా విరుచుకుపడుతోంది. చలి దాటికి జనాలు గజగజ వణుకుతున్నారు. చలి భారి నుంచి రక్షించుకునేందుకు స్వెటర్లు, మంకీ క్యాప్‌లు కొనుగోలు చేస్తున్నారు.

జిల్లాలో అమాంతంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

జిల్లా పరిధిలో గత 10 రోజుల వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు అమాంతంగా పడిపోయాయి. వారం రోజుల కిందట 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా గత రెండు రోజుల నుంచి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతకు పడిపోయింది. దీంతో చలి తీవ్రత అధికమైంది.రాత్రి, తెల్లవారు జామున పనులు చేసుకునేవారు చలిని తట్టుకోలేకపోతున్నారు. మంచుతో ఉండడంతో తమ పనులు చేసుకోవడానికి వారు అవస్థలు పడుతున్నారు. కూలి పని చేసుకునే కార్మికులు జీవనోపాధి కోసం రాత్రిళ్లు వాచ్‌మెన్ విధులు నిర్వహించే వారు, పేపరు బాయ్స్, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, పాడి రైతులు, పాల వ్యాపారులు తదితరులు చలికి తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున, చీకటి పడగానే భారీగా మంచు కురుస్తోంది. వాహనాలు సైతం మంచులో తడిసి ముద్దవుతున్నాయి. పంట పొలాలు కోతల సమయం కావడంతో రైతులు కల్లాల వద్ద నిరీక్షిస్తూ నానా (మిగతా 8లో..)


గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్, ఏఎస్పీ, చైర్మన్

పుస్తక పఠనం
అభివృద్ధి దిశగా నడిపిస్తోంది

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుమోహన్

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనం మనిషిని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, ఏఎస్పీ చైతన్యరెడ్డితో కలిసి ప్రారంభించారు. సరస్వతి దేవికి పూజ నిర్వహించడంతో పాటు గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన విస్తరణకు ముఖ్యకేంద్రాలని అన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలంటే గ్రంథాలయంలో ఎక్కువ సమయం గడుపుతూ పఠనశీలత పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయం శాంతి దేవాలయం అని గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన భావి భారతపౌరులు తయారవుతారని తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సిబ్బంది,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

సోయాలో మట్టి పెళ్లలు ఉంటే
కొనుగోలు చేయరా?

మద్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన సోయా పంటలో మట్టి పెళ్లలు ఉంటే కొనుగోలు చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాస్తారోకో చేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఎదురుగా రైతులు రాస్తారోకో చేయగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ వానాకాలం సీజన్లో భారీ వర్షాలు కురవడంతో సోయా పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపడంతో రైతులు నష్టపోయారు. దీంతో పాటు నష్టపోయిన రైతుల కొనుగోలుపై మార్క్‌ఫెడ్ అధికారులు కొర్రీలు విధించడంతో పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీలో సోయా పంట విక్రయించడానికి వచ్చిన రైతుల వద్ద నుంచి మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేయకపోవడంతో ఆందోళనకు దిగారు. ప్రధానంగా సోయాలో మట్టి పెళ్లలు ఉన్నాయని, తేమ శాతం రావడం లేదని కొనుగోలు కేంద్రాల్లో రెండు రోజులుగా కాంట జరగకపోవడంతో రైతులు మార్కెట్ యార్డులో పంట కొనుగోలుకై ఎదురు చూస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సడలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరాస్ సాయిలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమంత్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మాజీ మండల అధ్యక్షుడు వట్నాల రమేష్, కొండ గంగాధర్, నాయకులు హనుమాన్ స్వామి, అమూల్ తదితరులు ఉన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

నెహ్రూకు ఘన నివాళి

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుడు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియచంద్రశేఖర్‌రెడ్డి ఆయన చిత్రపటం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ దేశస్వాతంత్రం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. అనంతరం జుబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్‌యాదవ్ గెలుపొందడంతో హర్షం వ్యక్తంచేస్తు సంబరాలు జరుపుకున్నారు.

కామారెడ్డిలో 'కిడ్ విత్ ఖాకీ'



రోడ్‌సేఫ్టీ స్కిట్ ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో శుక్రవారం కిడ్ విత్ ఖాకీ అనే కార్యక్రమాన్ని ఎస్పీ రాజేష్‌చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ హాజరయ్యారు. విద్యార్థులతో మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఓ కుటుంబం ఎలా సర్వం కోల్పోతుందో.. చట్టబద్ధంగా ప్రయాణించే నిరుపరాదులు కూడా ఎలా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారో ప్రదర్శన ద్వారా చూపించారు. అనంతరం సేఫ్ కామారెడ్డి పోస్టర్‌ను, విద్యార్థులకు అందించే జ్ఞాపికలను, బ్యాడ్జ్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు చైతన్యరెడ్డి, నరసింహారెడ్డి, డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సహకార బ్యాంకుల్లో సభ్యత్వం పొందాలి

కామారెడ్డి రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు అందరు తప్పని సరిగా రైతులు సహకార బ్యాంకుల్లో సభ్యత్వం పొందాలని పీఏసీఎస్ వద్ద జిల్లా సహకార అధికారి రామోహన్ తెలిపారు. మండలంలోని అడ్లూర్ గ్రామంలోని శుక్రవారం సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు సహకార బ్యాంకులో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. సభ్యత్వం తీసుకున్నప్పుడే రైతులు అన్ని రకాలుగా లబ్దిపొందవచ్చని తెలిపారు.



మన మహిళా సంఘాలు ఆదర్శం

- జిల్లాలోని ఎస్‌హెచ్‌జీలను సందర్శిస్తున్న ఇతర రాష్ట్రాల బృందం సభ్యులు
- జిల్లాలోని సంఘాల పనితీరును పట్ల ప్రశంసలు
- కొత్తగా వృద్ధుల, కిషోర బాలికల సంఘాల ఏర్పాటుకు కృషి
- అక్రమాలకు చెక్ పెట్టేలా ప్రత్యేక కార్యాచరణ

భిక్కనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని మహిళా సంఘాలు(ఎస్‌హెచ్‌జీ) ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ఆర్థికంగా బలపడుతున్నాయి. ఆర్థిక, సామాజిక సాధికారత, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి లక్ష్యంతో ఏర్పడిన మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అవుతూ జిల్లాలోని మహిళా సంఘాలు ఆదర్శంగా నిలవడంతో పాటుగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నాయి. దీంతో జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఆయా మండలాల్లోని ఎస్‌హెచ్‌జీలను ఇతర రాష్ట్రాల ప్రతినిధుల బృందం సభ్యులు సందర్శిస్తూ ఆయా సంఘాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రణాళికలు, బుక్ కీపింగ్, రుణాల చెల్లింపు విధానాలు, సమావేశాలు, తదితర అంశాలను సంఘాల సభ్యులను అడిగి క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. ఇక్కడ అమలు చేస్తున్న కార్యక్రమాలను, రుణాల (మిగతా 8లో..)

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఆర్మూర్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పాలిత కుమార లహరి(35) విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. కాలనీలో ఇంటి నిర్మాణ పనుల్లో ఉండగా లహరి చేతిలోని అల్యూమినియం పట్టి బిల్డింగ్‌పై గల విద్యుత్ వైర్లకు తగిలి చనిపోయాడు. ఘటనాస్థలాన్ని ఎస్‌హెచ్‌వో పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కెనాల్‌లో పడి వృద్ధురాలు..

నందిపేట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మున్నూరు కాపు కల్యాణ మండపం వెనుకాల ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు డి-74 కెనాల్‌లో పడి కైరి గంగామణి (68) మృతి చెందినట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు. పోర్గాం(పి)లోని శ్రామికనగర్ కాలనీకి చెందిన గంగామణి నెలకి 2, 3 సార్లు పలుగుట్ట దర్శనార్థం వస్తుందని, అక్కడే రెండు లేదా మూడు రోజులు ఉండి వెళ్తోందని పోలీసులు వివరించారు. ఈ నెల కార్తీక మాసం సందర్భంగా వచ్చిన గంగామణి ఇంటికి వెళ్లలేదన్నారు. కాలకృత్యాలకని కెనాల్‌లోకి వెళ్లి ప్రమాదవశాత్తు పడి చనిపోయిందని, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వృద్ధురాలు మరేమైనా కారణాలతో చనిపోయిందా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతురాలి తమ్ముడు కైరి గంగాధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని ఆత్మహత్య

భిక్కనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని హరిజన వాడలో ఒకరు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. గత 5నెలల క్రితం గ్రామానికి చెందిన తిరుమల రాజయ్య(75) కాలు విరిగింది. గాయం నయం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన.. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో దులానికి ఉరేసుకున్నాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

కొడుకును హత్య చేసిన తండ్రికి జీవితఖైదు

నిజామాబాద్ లీగల్, నవంబర్ 14: (ఆంధ్రజ్యోతి): కొడుకును చంపిన తండ్రికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ అండ్ సేషన్స్ న్యాయాధికారి జీవీఎన్ భారతలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన అశోక్‌కు జక్రాన్‌పల్లి మండలం సికింద్రాపూర్‌కు చెందిన బోదాసు పద్మతో పెళ్లి జరిగింది. వీరికి ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడిపోయారు. అనంతరం అశోక్ ఆర్మూర్ పెర్కిట్ గ్రామానికి చెందిన ఆలకుంట సుజాతను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి కొడుకు పుట్టిన కొన్ని నెలలకు దుబాయ్ దేశం వెళ్తానని భార్య సుజాతతో చెప్పేవాడు.. ఇక్కడే ఏదో ఒక పని చేసుకోవచ్చని ఆమె భర్తకు చెప్పేది. ఈ విషయంలో తరచూ భార్యభర్తల మధ్య గొడవ జరిగేది. 2020 ఆగస్టు 31న తన పెద్ద నాన్న వెంకటి తల్లి పోసాని కర్మకాండకు వెళ్లివస్తానని సుజాత చెప్పింది. ఎక్కడికి వెళ్లనిచ్చేది లేదంటూ అశోక్ అనడంతో 8నెలల కొడుకుతో ఆమె వెళ్లడానికి సిద్ధం కావడంతో ఆమెను అడ్డుకుని కొడుకును బలవంతంగా గుంజుకున్నాడు. ఆమె ఏడుస్తూ పెర్కిట్‌కు వెళ్లింది. అదే రోజు అర్ధరాత్రి కొడుకు మహేష్ ఏడవడంతో అన్నింటికి కొడుకే కారణమని బాలుడిని బలంగా భూమికేసి కొట్టాడు. ఇలా పలుమార్లు చేయడంతో చిన్నారి అక్కడికక్కడే చనిపోయాడు. ఈ ఘటనపై ఆర్మూర్ రూరల్ సర్కిల్ పోలీస్ వారు కేసు నమోదు చేసి కోర్టులో సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్‌రెడ్డి బాధితుల పక్షాన వాదించగా.. న్యాయాధికారి నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

లింక్ క్లిక్ చేయగా.. రూ.2.74 లక్షలు మాయం

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దోమకొండకు చెందిన ఒక వ్యక్తికి టెలిగ్రామ్‌లో వచ్చిన లింకును ఓపెన్ చేయగా రూ. 2లక్షల 74 వేయిలు పోగొట్టుకున్న ఎస్సై స్రవంతి శుక్రవారం తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తికి టెలిగ్రామ్ యాప్‌లో ఒక లింకు వచ్చింది. దానిని సదరు వ్యక్తి తెరచి చూడగా ఓ యాప్‌లో కొన్ని నిబంధనలు ఇచ్చారు. వాటిని ఒక్కొక్క ప్రాసెస్ చేయడంతో డబ్బులు వస్తాయని దాంట్లో చెప్పడంతో అతను వారి మాటలు విన్నాడు. వారు చెప్పిన విధంగా ప్రాసెస్ చేస్తూ ముందుకు వెళ్లాడు. అయితే డబ్బులు జమ అయినట్లు ఆ గ్రూప్‌లో స్క్రీన్ షార్ట్‌లు వేశారు. వాటిని అకౌంట్‌లోకి మార్చాలంటే ముందుగా కొంత అమౌంట్ పంపమని చెప్పడంతో విడతల వారీగా సుమారు రూ. 2.74 లక్షలు పంపారు. తర్వాత ఎలాంటి డబ్బులు జమకాకపోడంతో మోసపోయానని తెలుసుకుని శుక్రవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో నలుగురికి జరిమానా

ఆర్మూర్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో నలుగురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గురువారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించగా మద్యం తాగి వాహనం నడిపిన సంగేష్(డిచ్‌పల్లి), పోశెట్టి (మాక్లూర్), రాజేందర్(జక్రాన్‌పల్లి), రాజు(పెర్కిట్) పట్టుబడ్డారన్నారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధిస్తు మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించారన్నారు.

బోధన్: బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మద్యం తాగి వాహనాలు నడిపుతూ లక్ష్మినారాయణ, పోశెట్టి పట్టుబడ్డారని పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. వారిని శుక్రవారం కోర్టులో హజరుపర్చగా కోర్టు న్యాయ అధికారి శేషతల్ప సాయి పోశెట్టికి మూడు రోజులు, లక్ష్మీనారాయణకు ఏడు రోజుల జైలుశిక్ష విధించారని పేర్కొన్నారు.

నవీపేట: మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురిని శుక్రవారం నిజామాబాద్ కోర్టులో హజరుపర్చగా న్యాయమూర్తి ఇద్దరికి వారం రోజుల చొప్పున జైలుశిక్ష విధించగా మరో ఇద్దరికి జరిమానా విధించారని ఎస్సై తిరుపతి తెలిపారు. నవీపేటకు చెందిన నీరడి సాయన్న, రెంజల్ మండలం నీలాకు చెందిన సాయిలుకు 7 రోజుల జైలుశిక్ష విధించగా.. రెంజల్ మండలం వీరన్నగుట్టకు చెందిన జాదవ్ గణేష్‌కు రూ.10వేలు, భైంసాకు చెందిన రషీద్ హైమద్‌కు రూ.12వేల జరిమానా విధించారన్నారు.

నేడు భవన నిర్మాణానికి శంకుస్థాపన

వేల్పూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని బీఆర్‌ఎస్ నేత రాములు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ భవన నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారన్నారు.



బండి భద్రం

- చలికాలంలో తరచూ వాహన సమస్యలు
- గుర్తించి పరిష్కరించుకుంటే మేలు
- వాహనదారులకు మెకానిక్‌ల సూచనలు

వాహనం కదిలే యంత్రం. మనిషి దేహంలో నాడీ వ్యవస్థ ఎలాగో.. యంత్రంలో వైరింగ్ సిస్టం అలా. మన శరీరంలో ఏ వ్యవస్థ పనిచేయకపోయినా అనారోగ్యానికి గురవుతాం. అలాగే వాహనాల్లో ఏ సిస్టం పనిచేయకున్నా మొరాయిస్తుంది. చలికాలంలో వాహనాల్లో చాలా సమస్యలు తలెత్తుతాయి. వాటిని గుర్తించి, పరిష్కరించుకుంటే బైక్, కారు ఏదైనా యాక్టివ్‌గా పనిచేస్తుంది. కొన్ని చిన్నపాటు చిట్కాలు పాటిస్తే బండికి ఎలాంటి ఇబ్బందులే ఉండవని మెకానిక్‌లు పేర్కొంటున్నారు.

- భీమ్‌గల్

తక్కువ ఎక్సిలేటర్‌తో భద్రం...

ఉదయం పూట ద్విచక్రవాహనాలను ప్రారంభించేటప్పుడు ఎక్సిలేటర్‌ను నెమ్మదిగా తిప్పాలి. కొందరు చలికాలమని బండి మొదట ప్రారంభించేటప్పుడు ఎక్సిలేటర్‌ను ఎక్కువగా తిప్పడం వలన బండి ఇంజిన్‌లోని వాల్వ్‌బెండ్ అయి స్టార్టింగ్ ట్రబుల్ వచ్చే అవకాశాలు ఎక్కువుంటాయి. కాబట్టి ఉదయం ఎక్సిలేటర్‌ను నెమ్మదిగా తిప్పితే ఇంజిన్ వేడెక్కి బండికి ఆటంకం ఉండదు.

ఇంజిన్ కాపాడుకోండిలా...

వాహనం ఇంజిన్ సక్రమంగా ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు లేకుండా నడుస్తుంది. ఇందుకు ప్రతి వాహనదారుడు ఇంజిన్ స్థితిగతులను ఎప్పటికప్పుడు మెకానిక్ వద్ద పరీక్ష చేయించాలి. ప్రతి 2 వేల కిలోమీటర్లకు ఒకసారి నాణ్యమైన ఆయిల్ పోయిస్తుండాలి. ఇలా చేయడం వల్ల స్టార్టింగ్ ట్రబుల్ ఉండదు. అలాగే ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ధ్రువీకరించిన బంకుల్లోనే పెట్రోల్, డీజిల్ పోయించాలి.

వైరింగ్ సమస్యలతో...

మానవుడికి నరాల మాదిరిగానే వాహనానికి వైరింగ్ కూడా అంతే ముఖ్యం. వైరింగ్ సక్రమంగా ఉన్నప్పుడే వాహనం ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగుతుంది. వైరింగ్‌లో లోపాలు వచ్చినప్పుడు బండి స్టార్టింగ్ ట్రబుల్ ఇబ్బందులతో పాటు వాహనంలోని విలువైన మోటర్ కాయిల్స్ కాలిపోయే అవకాశాలున్నాయి. కాబట్టి వాహనం స్టార్టింగ్ ట్రబుల్ ఉన్నప్పుడు ట్యాంకులో 5 లీటర్లపైన పెట్రోల్ లేదా డీజిల్ ఉంచాలి.

సరైన సమయంలో సర్వీసింగ్ చేయించాలి



వాహనం ఎక్కువ కాలం మన్నికగా ఉండాలంటే దానికి సరైన సమయంలో మెకానిక్ వద్ద సర్వీసింగ్ చేయించాలి. అలా చేయించడంతో చిన్న మరమ్మతులను గుర్తించి రిపేర్ చేయడం వల్ల బండి ఎక్కువ కాలం సర్వీస్ ఇస్తుంది. **-ఆసీమ్, మెకానిక్, భీమ్‌గల్**

ఇంజిన్ ఆయిల్, స్పార్క్‌ప్లగ్ చెక్ చేసుకోవాలి



వాహనం ఇంజిన్ ఆయిల్, స్పార్క్ ప్లగ్గులను తరచూ మారుస్తుండాలి. ఇలా చేయడంతో బండి స్టార్టింగ్ ట్రబుల్ రాదు. రెగ్యులర్‌గా సర్వీసింగ్ చేయించాలి **- సునీల్, మెకానిక్, భీమ్‌గల్**

నెల రోజుల పాటు నీటి సరఫరా బంద్

బోధన్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాకాసిపేట్‌లోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఫిల్టర్ మీడియాను మార్చడం వల్ల సోమవారం నుంచి నెల పాటు పట్టణంలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు గమనించి, సహకరించాలని మునిసిపల్ కమిషనర్ కృష కోరారు.

చెక్కుల పంపిణీ

ఏర్గట్ల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.09 లక్షలు మంజూరు కాగా.. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రె బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, నాయకులు జీవన్, లింగారెడ్డి, నర్సారెడ్డి, మోహన్, రాజారం సహదేవ్, చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కంప్యూటర్ గురించి వివరిస్తున్న ఎంఈవో ఆంజనేయులు

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

రెంజల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం ఎంఈవో ఆంజనేయులు, హెచ్‌ఎం శ్రీరాం నాయక్‌తో కలిసి ప్రారంభించారు. కంప్యూటర్ విద్యతో విషయ పరిజ్ఞానం మెరుగు పడుతుందని ఎంఈవో పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌కు కృషి చేసిన హెచ్‌ఎంను ఎంఈవో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశ్రీ, సంతోష్‌రావు, సీమఫిర్దోస్, తస్లీం, ఫాతిమా తదితరులున్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే పరిష్కార వేదిక



అన్నారంలో వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

డొంకేశ్వర్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకోవడానికి ఫిర్యాదుల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ ఎరుకల నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండ లంలోని నూత్‌పల్లి సబ్ స్టేషన్‌లో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు వినియోగదారులతో మాట్లాడి సమస్యలను తెలు సుకొని, వినతులను స్వీకరించారు. అన్నారం గ్రామానికి చెందిన ఓ కాలనీ వారు విద్యుత్ వైర్లు ఇళ్లకు ఆనుకొని ఉన్నాయని, వాటిని సరి చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. మూడు నెలల క్రితం నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, వినియోగదారుల సమస్యలు పరిష్కారమయ్యాయని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ నారాయణ తెలిపారు. డిమాండ్‌కు తగ్గట్లు రెవెన్యూ కలెక్షన్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు విద్యుత్ సమస్యలు వచ్చినట్లయితే నేరుగా రిపేర్ చేసుకోవద్దని, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారన్నారు. ప్రస్తుతం అందుతున్న సరఫరా కంటే నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశించారు. రైతులు, వినియోగదారులపై అజమాయిషీ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, కిషన్, రాజాగౌడ్, ఏడీఈ అశోక్, ఏఈలు రమేష్, రవి, మిథున్, ఇలియాస్, విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



రికార్డులు పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్

కోటగిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులను ఆదేశించారు. పోతంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటి వరకు ఎంత మేరకు పరిష్కరించారనే వివరాలను ఆయన తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెవెన్యూ సదస్సులో 499 దరఖాస్తులు రాగా 130 సాదాబైనామా దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అజీజ్, ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, జీపీవో సాయిలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులు

ఆర్మూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మగ్గిడి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మధు శుక్రవారం తెలిపారు. మేడ్చల్ జిల్లాలో 14 నుంచి ప్రారంభమైన సీనియర్ మహిళల రాష్ట్రస్థాయి పోటీల్లో అమూల్య, సంజన, హిమతేజ పాల్గొంటున్నారన్నారు. పోటీలకు ఎంపి కైన విద్యార్థులను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్ అభినందించారు.

బోధన్: పట్టణంలోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు చెక్‌పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెస్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రవి శర్మ, శివ కుమార్‌లను అభినందించారు.

ముప్కాల్: అండర్ -14 అథ్లెటిక్స్‌లో బాల్కొండ ఎంజేపీ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. అథ్లెటిక్స్ మీట్‌లో 100 మీటర్ విభాగంలో అస్మిత, 400 మీటర్స్ విభాగంలో రూపశ్రీ, షాట్‌పుట్ విభాగంలో రూప రెండో స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీడీ స్వర్ణలత, విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బిహార్‌లో విజయంపై బీజేపీ నేతల హర్షం



సాటాపూర్ చౌరస్తాలో బీజేపీ నాయకుల సంబరాల దృశ్యం

ముప్కాల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు విజయం సాధించడంపై మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శుక్రవారం సంబురాలు నిర్వహించారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ గౌరవస్తున్నారని అందుకు బిహార్ ఎన్నికలే ఉదాహరణ అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు భూమేశ్వర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: బిహార్ ఎన్నికలలో ఎన్డీఏ మెజారిటీతో విజయం సాధించడంతో మండల బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాటాపూర్ తెలంగాణ చౌరస్తాలో టపాకాయాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోధన్: బిహార్ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించడం పట్ల శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారుతెలంగాణ ప్రజలు మోడీ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గోపికిషన్, నాయకులు వేణు, గౌతం గౌడ్, స్వప్నిల్, అనిల్, నన్ని, ప్రీతమ్ గౌడ్, బిళ్ల విజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్‌రెడ్డికి సత్కారం



ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్లు

డొంకేశ్వర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడిగా నియమితులై నిజామాబాద్ జిల్లాకు మొదటిసారిగా వచ్చిన సుదర్శన్‌రెడ్డిని లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి. అనంతరం లిఫ్ట్ సమస్యలను చైర్మన్‌లు వివరించగా సానుకూలంగా స్పందించి రైతులకు ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల లిఫ్ట్ చైర్మన్‌ల సంఘం అధ్యక్షుడు భోజారెడ్డి, రమణ, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో శతాధిక వృద్ధుడిని సన్మానిస్తున్న దృశ్యం

శతాధిక వృద్ధుడికి సన్మానం

కోటగిరి,నవంబరు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శతాధిక వృద్ధుడు ఏనుముల రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు. నిర్లక్ష్యరాసులైన రాంరెడ్డి వ్యవసాయం చేసి సాధారణ జీవితం గడిపారని వ్యక్తులు పేర్కొన్నారు. ఆయన వయసు 103 ఏళ్లు కాగా.. ఆరోగ్యంగా ఉండడం ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సభ్యులు మోహన్ రావు, వీరేశం, రంగయ్య, గంగారాం, సాయిలు, సత్యనారాయణ, పోల విఠల్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు కట్

ఎడపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. బోధన్ రూరల్‌లో కల్దుర్కి, సంగెం. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్, రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి సబ్‌స్టేషన్‌ల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. పనులకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నవీపేట: కోస్లీ 33/11 సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏడీఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ ఉండదన్నారు.

మార్కెట్‌యార్డులో దొంగతనం

మోపాల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో పసుపు దొంగతనంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. రైతుల వద్ద కొన్న పసుపును వ్యాపారులు మార్కెట్ యార్డులో అక్కడక్కడ నిలువలు పెట్టుకున్నారు. మార్కెట్ యార్డు చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ పసుపు దొంగతనాలు జరగడం చర్చనీయాంశమైంది. రెండు రోజుల క్రితం పసుపు దొంగతనానికి ప్రయత్నించిన దొంగలను మార్కెట్ యార్డు సిబ్బంది పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మరుసటి రోజు కూడా పసుపు దొంగతనం జరగడం చర్చనీయాంశమైంది. ఈ విషయాన్ని చైర్మన్ గంగారెడ్డిని వివరణ కోరగా.. పసుపు దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులకు అప్పగించామని పేర్కొన్నారు. మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బినోలలో కోటి కుంకుమార్చన

నవీపేట,నవంబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోలలో శుక్రవారం కోటి కుంకుమార్చన నిర్వహించారు. స్థానిక భువనేశ్వరి దేవి ఆలయం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. లోక కల్యాణార్థం ప్రతి శుక్రవారం గ్రామంలో కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నామని ప్రస్తుతం 17వ వారం కాగా 41వారాల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ పురోహితులు కృష్ణప్రసాద్ జోషి ఆధ్వర్యంలో కొనసాగింది.



కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం

చౌడేశ్వర మాత వార్షికోత్సవం

ఆలూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మచ్చర్లలో చౌడేశ్వరి మాత మొదటి వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సమాజహితం కోసం యజ్ఞ కార్యక్రమాలు జరిగాయని, శనివారం ఉత్సవ విగ్రహ ఊరేగింపు, అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఆదివాసీలు

ముప్కాల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లిలో ఆదివాసీ నాయకపోడు కులస్థుల ఆరాధ్యదైవం అయినటువంటి భీమన్న పండుగ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమన్న ఆలయంలోని దేవతామూర్తులకు గంగా జలాభిషేకం చేసి డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.



మోస్రాలో సంబురాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోటగిరిలో మిఠాయిలు తినిపించుకుంటూ..



సాటాపూర్ చౌరస్తాలో సంబురాల దృశ్యం



మెండోరాలో సంబురాల దృశ్యం

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు.. ఇందూరులో సంబురాలు



జక్రాన్‌పల్లిలో సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. వివిధ మండల కేంద్రాల్లో శుక్రవారం బాణాసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదని ఈ విజయంతో ప్రతిపక్షాలకు అర్థమైందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా చివరికి న్యాయమే గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి కనీస పోటీ ఇవ్వలేదన్నారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



వేల్పూర్‌లో సంబురాలు నిర్వహిస్తున్న దృశ్యం



మద్నూర్ వీరభద్ర, భద్రకాళి వివాహ వేడుకలు

వీరభద్ర ఆలయంలో ఉత్సవాలు

మద్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవంలో భాగంగా ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సంగప్పస్వామి తెలిపారు. శుక్రవారం భద్రకాళి వీరభద్ర స్వామికి వివాహ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున అగ్నిగుండం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించాయి. ప్రతీ ఏడాది ఆనవాయితీగా వస్తున్న వీరభద్ర ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో వీరభద్ర వివాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

పెద్దకొడప్గల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేక వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాగా వాటిని పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను కాస్లాబాద్, విఠల్ వాడీ, పోచారం, శివ్వాపూర్, జగన్నాథ్‌పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్, హైమద్, బస్వరాజ్, బాబుదేశాయ్, విఠల్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ వైద్య పరీక్షలు



మధుమేహ రోగులకు మందులు అందజేస్తున్న లైన్స్ సభ్యులు

పిట్లం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశామని లయన్స్ అధ్యక్షుడు నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని త్రిశూల్ ఆసుపత్రిలో 60 మంది రోగులకు మధుమేహ పరీక్ష నిర్వహించి 20 మందికి నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ సభ్యులు వేణు, కిషన్, మారుతి రెడ్డి, బాలు, దయానంద్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు



బీర్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

బీర్కూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా శుక్రవారం బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీర్కూర్ తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది అందరికీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి భుజంగరావ్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, లయన్స్ గాలయ్య, సంతోష్, రషిద్, కిషోర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మెన్ కాసుల



నాగిరెడ్డిపేటలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



పిట్లంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

బాన్సువాడ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడంతో శుక్రవారం బాన్సువాడలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకుడికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ బిడ్డకే టికెట్ కేటాయించి బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకుని గడపగడపకు ప్రచారం నిర్వహించి అభ్యర్థిని గెలిపించారన్నారు. ప్రజల్లో సీఎం రేవంత్‌రెడ్డిపై గట్టి నమ్మకం ఉందని ఈ ఎన్నికల ఫలితమే నిదర్శనమన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, సొసైటీ చైర్మెన్ ఎర్వల కృష్ణారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్, మోహన్‌నాయక్, ఖాలేక్, ఏజాస్, చిన్న, సాయిలు, నందు తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం పట్ల శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి, బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దివిటి కిష్టయ్య, ఇమామ్,లక్ష్మణ్ ఠాగూర్, పర్వత్ రావు, సంగయ్య, సురేందర్ గౌడ్, శ్రీరామ్ గౌడ్ , నరసింహారెడ్డి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి ఓటర్లు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించినారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రామ్‌రెడ్డి, విండో చైర్మన్ శపథం రెడ్డి, నాయకులు ఇమోజ్,అశోక్,చంద్ర శేఖర్, మోయిన్, మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

అలరించిన బాలల దినోత్సవం



ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు



మద్నూర్ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం

పెద్దకొడప్గల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భారత తొలి ప్రధాని నెహ్రూ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకుని మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఆ కార్యక్రమాలు గ్రామస్తులని అలరించాయి. వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు. ప్రతి నిత్యం ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించగా, శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయలుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. దీంతో పాటుగానే మరి కొన్ని పాఠశాలల పరిధిలో చిన్నారులు ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్ని అలరిం చాయి. విద్యార్థులు ఉపాధ్యాయలుగా మారి వివిధ అంశాలపై బోధన చేయడంతో ఉత్సాహం ప్రదర్శిం చారు. మరికొన్ని పాఠశాలల్లో చిన్నారులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.

బీర్కూర్: భారత దేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం బీర్కూర్ మండల వ్యాప్తంగా విద్యార్థులు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో, స్వతంత్ర సమర యోధుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు.

బాన్సువాడటౌన్: పట్టణంలోని అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు , రైతులు, నర్సుల వేషధారణలో చూపరులను అకట్టుకున్నారు. అంతేకాకుండా రిపుల్స్ పాఠశాల విద్యార్థులు భరతనాట్యంతో పాటు డీజే పాటలపై స్టేప్పులేస్తూ అందరినీ అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మద్నూర్ సడీపీవో కళావతి మాట్లాడుతూ 1964 నుంచి అధికారికంగా బాలల ది నోత్సవం జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని కీర్తిశేషులు పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబరు 14న బాలల దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తున్నట్లు గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవ సందర్భంగా చిన్నారులకు స్వీట్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలల హక్కులు, విద్య శ్రేయస్సు అభివృద్ధి సమా నత్వం, రక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఉపా ధ్యాయులు పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో మద్నూర్ సూపర్వైజర్ కవిత, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సహకార ఉత్సవాలు

లింగంపేట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని లింగంపేట పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లింగంపేట పీఏసీఎస్ సొసైటీ ఆవరణలో సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు సొసైటీ ద్వారా సకాలంలో అందించడంతో పాటు రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందజేస్తున్నామని ఆయన తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో పెంటయ్య, డైరెక్టర్లు ఉన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేస్తాం

కామారెడ్డిటౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాజ్యాధికారి పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడిగా తాహెర్‌ను, ప్రధాన కార్యదర్శిగా బొక్క సంతోషిని నియమిస్తూ పార్టీ వ్యవస్థపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా బడుగు బలహీన వర్గాలు అన్ని స్థాయిల్లో అనిచివేతకు గురవుతున్నారని అన్నారు. జిల్లాలో బీసీ సామాజిక వర్గాలతో కలిసి పని చేస్తూ టీఆర్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమకు జిల్లా బాధ్యతలు అప్పగించేందుకు కృషి చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్లకు కృతజ్ఞతనలు తెలుపుతున్నామన్నారు.

దోమకొండ పోలీసుస్టేషన్‌కు కొత్త కళ

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):దోమకొండ పోలీసు స్టేషన్ కొత్త కళను సంతరించుకుంది. దోమకొండ ఎస్సైగా స్రవంతి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీసు స్టేషన్‌కు పేయింట్ వేయించారు. భవనానికి పోలీస్ స్టేషన్ దోమకొండ అని ఇంగ్లీష్, తెలుగులో పేరు రాయించారు. బిల్డింగ్‌కు పేయింట్ వేయడంతో భవనం కొత్త కళను సంతరించుకుందని వివిధ కేసుల్లో, వివిధ పనులపై స్టేషన్‌కు వచ్చే ప్రజలు చర్చించుకుంటున్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

సదాశివనగర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వరాల్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్నేహ మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విష్ణువర్దన్‌రెడ్డి, సుజాత, నోముల రూపేందర్‌రెడ్డి, సలీమా బేగం, సుజాత, సొసైటీ ప్రతినిధులు బాలనర్సయ్య, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కేంద్రాలను వినియోగించుకోవాలి

సదాశివనగర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): డిసెంబరు 10వరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని, ఆలోపు ఈ కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని మార్కెఫెడ్ డీఎం దశరథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాలుకు రూ.2400ల మద్దతు ధర ఇస్తుందని, రైతులు మొక్కజొన్నను ఆరబోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఇప్పటివరకు నలుగురు రైతుల నుండి 559బస్తాల మొక్కజొన్నలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ కమలాకర్‌రావు, సీఈవో విగ్నేష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎంపీడీవోకు ఫిర్యాదు

నిజాంసాగర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాగీ గ్రామంలో చేపడుతున్న ఇంటి నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం గ్రామస్థులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బంగారు లక్ష్మీ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇందిరమ్మ మిల్లు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇంటి నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గాంధారి మండల సింగిల్ విండోలో వారోత్సవాలు

గాంధారి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శుక్రవారం విండో వారోత్సవాల్లో బాగంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ సింగిల్ విండో ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను రైతులకు వివరించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయిలు, వైస్‌చైర్మన్ ఉద్దల్ సింగ్, మాజీ సర్పంచ్ సంజీవ్, డైరెక్టర్లు శివాజీరావు, గణపతి, నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

● ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి

భిక్కనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదివి ఉన్న స్థాయికి చేరుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి ఉన్నత పాఠశాలకు డీప్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఐదు కంప్యూటర్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించాలన్నారు. అనంతరం ఏటీఎల్ ల్యాబ్‌ను పరిశీలించి విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను తిలగించి విద్యార్థులను అభినందించారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజ్ గంగారెడ్డి, హెచ్ఎంలు ప్రసూనదేవి, ప్రేమ్‌గిరి, ఎస్‌సీసీ అధికారి అనీల్‌కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజంపేట : కులసంఘాల అభివృద్ధికి దోహదపడతానని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం పొందుర్తి గ్రామంలో మాల కులస్తుల సంఘభవనానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో పనులు చేస్తు నియోజకవర్గంలో కులసంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో కులసంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి అందేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు దేవిరెడ్డిగంగారెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, గ్రామఅధ్యక్షుడు రమేష్,రాజిరెడ్డి, బూత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమాశంకర్, నర్సింలు, శేఖర్,శ్రీనివాస్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమల్లారెడ్డిలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



బాన్సువాడలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

బాన్సువాడలో బీజేపీ నాయకుల సంబరాలు

బాన్సువాడ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి జయకేతనం ఎగురవేయడంతో శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేలుస్తూ నరేంద్రమోదీకి జైజై నినాదాలు చేశారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వచ్ఛభారత్‌లో భాగంగా రహదారిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ , పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి, చీకట్ల రాజు, కొండని గంగారాం, మోహన్‌రెడ్డి , తదితరులున్నారు.

నాయకుల హర్షం



మద్నూర్‌లో టపాసులు కాలుస్తున్న బీజేపీ నాయకులు

మద్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బీహార్‌లో ఎన్డీఏ గెలుపుపై బిజెపి నాయ కులు, హైదరాబాద్‌లో జూ బ్లీహిల్స్ ఎమ్మెల్యే సీటు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడంపై ఇరు పార్టీల నాయకులు శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. బీహార్ రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి అత్యధిక స్థానాలు సాధించిందని ప్రభుత్వాన్ని ఏరాటు చేస్తుందని. బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడంపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇరు పార్టీ నాయకులు పోటాపోటీగా టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తుకారాం, నాయకులు కృష్ణ పటేల్, కార్యకర్తలు పాల్గొనీ సంబరాలు చేసుకోగా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

సహకార సంఘం వారోత్సవాలు



సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సన్మానం చేస్తున్న దృశ్యం

పిట్లం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘం చిల్లర్గి పిట్లంలో శుక్రవారం విండో చైర్మన్ శపథం రెడ్డి సహకార వారోత్సవాల భాగంగా జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘం 72వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి పిట్లంకు చెందిన రైతులకు కుమ్మరి సాయిరాం, నజీర్‌లకు సన్మానం సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, అశోక్, మోయిన్, మహమ్మద్, బాల్రాజ్, సంతోష్ రైతులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో ఘనంగా సహకార వారోత్సవాలు



దామరంచలో సహకార జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

బీర్కూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాల్లో శుక్రవారం అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో సహకార సంఘం చైర్మన్లు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. బీర్కూర్, బైరాపూర్, దామరంచ, మిర్జాపూర్ సహకార సంఘాల లో వారోత్సవాలు జరిగాయి.

సహకార సంఘాలు వెన్నముకలా పనిచేస్తున్నాయి

● దుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్

నసురుల్లాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నసురులాబాద్ మండలంలోని దుర్కి, నస్రులబాద్, మైలారం, నాచుపల్లి సొసైటీల ఆధ్వర్యంలో శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, పథక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సహ కార సంఘాలు గ్రామీణాభివృద్ధికి వెన్నెముకలా పనిచేస్తాయని, రైతుల ఆర్థిక అభివృద్ధికి సొసైటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. సహకార వ్యవస్థ మరింత బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సొసైటీ కార్యదర్శులు మోహన్, సుధాకర్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం



సంగమేశ్వర్‌లో ముదిరాజ్ యువజన సంఘం సభ్యులతో ఎమ్మెల్యే

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ యువజన సంఘం కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి ప్రారంభించారు. కల్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే తన సొంత నిధులను మంజూరు చేయడంతో పనులు పూర్తిచేసినట్లు సంఘం అధ్యక్షుడు గిరిగంటి నర్సింలు తెలిపారు. వంటశాల నిర్మాణానికి ఎమ్మెల్యే తన సొంత డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులతో కలసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, పన్యాల రవీందర్‌రెడ్డి, అనుపాటి నరేందర్, సంగమేశ్వర్ గ్రామ బీజేపీ అధ్యక్షుడు వెంగరెడ్డి సంతోష్‌రెడ్డి, నత్తి పర్శరాంలు, పుట్ట జైపాల్‌రెడ్డి, గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులున్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



సీతారాంపూర్‌లో మంజూరు పత్రం అందజేస్తున్న ఎంపీవో

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం ఎంపీవో రవికుమార్ ఆర్డర్‌కాపీ అందజేశారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి మ్యాప్ ఇచ్చి ముగ్గుపోయించారు. అనంతరం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆసాని సంతోష్‌రెడ్డి, చిన్నోల్ల లింగం, నత్తి రాజెల్లయ్య, సురేష్, శివశంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఈ పంచాయతీ ఆపరేటర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ నాయకులు

తాడ్వాయి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో 15న నిర్వహించ తలపెట్టిన బీసీ ఆక్రోష సభను విజయవంతం చేయాలని మండల బీసీ నాయకులన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీసీ ఆక్రోషసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు సాధించుకునే క్రమంలో ఆత్మసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతి బీసీ బంధువులందరూ తప్పకహాజరు కావాలని కోరారు. ఇందులో బీసీ నాయకులు మహేష్ సతీష్ వివిధ బీసీ నాయకులు తదితరులున్నారు.

సోమారంపేటలో ఫుడ్‌ఫెస్టివల్



ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

మాచారెడ్డి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమారంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణంలో శుక్రవారం ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు తీరొక్క వంటకాలను తయారు చేసుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద ప్రదర్శించారు. ఈ మేరకు పాఠశాల హెచ్‌ఎం సూరభాస్కర్, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రదర్శించిన వంటకాల రుచి చూసి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న రకాల ఆహార పదార్థాలలో గల పోషక విలువలను, వాటి వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు బానిసైన వారికి చికిత్స అందిస్తాం

కామారెడ్డి టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మత్తుకు బానిసైన వారికి మానసికవైద్యుడు ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి చికిత్స అందిస్తామని వ్యసన చికిత్స కేంద్రం ఇన్‌చార్జ్ బోడ రాజు తెలిపారు. శుక్రవారం పట్టణ సీఐ నరహరిని కలిసి వ్యసన చికిత్స కేంద్రం కరపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, ఆల్కహాల్‌కు బానిసగా మారిన వారిని గుర్తించి వారి కుటుంబసభ్యులతో సంప్రదించి మా చికిత్స కేంద్రం చేర్పించి తగిన చికిత్సను ఉచితంగా అందిస్తామని తెలిపారు.

భిక్కనూరులో సహకార వారోత్సవాలు



పెద్దమల్లారెడ్డిలో సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంతో పాటుగా జంగంపల్లి, బస్వాపూర్, రామేశ్వర్‌పల్లి, అంతంపల్లి, పెద్దమల్లారెడ్డి, కాచాపూర్ విండోల్లో శుక్రవారం 72వ సహకార వారోత్సవాలను ఆయా విండోల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయావిండోల ఆవరణలో సప్తవర్ణ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం విండో చైర్మన్లు, సీఈవోలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలను నిర్వహించి 7 రోజుల పాటు ఏడు అంశాలపై సభ్యులు, ఖాతాదారులతో అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. కార్యక్రమంలో విండో చైర్మన్లు రాజాగౌడ్, వెంకట్‌రెడ్డి, సిద్ధరాములు, భూంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆయావిండోల పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం



రామారెడ్డిలో బాలల దినోత్సవం



భిక్కనూరులో చిన్నారుల నృత్యాలు



మల్లాయిపల్లిలో నెహ్రూ వేషధారణలో విద్యార్థులు

రామారెడ్డి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):చాచా నెహ్రూ జయంతిని రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మోహన్, ఉపాధ్యాయులు ఎల్లయ్య, రామస్వామి, యువజన సంఘాల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భిక్కనూరు : మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో శుక్రవారం నెహ్రూ జయంతిని గ్రామపంచాయతీలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడిడ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, కుంట లింగారెడ్డి, శ్రీరాం వెంకటేష్, ద్యాగల కిరణ్, నర్మల రాంచంద్రం పాల్గొన్నారు. మండలంలోని ఆయాగ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయాపాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు.



దేవునిపల్లి పాఠశాలలో నృత్యాలు

ఎల్లారెడ్డి రూరల్ : మండలంలోని మల్లాయిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పాఠశాల హెచ్‌ఎం విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. చాచా నెహ్రూ వేషధారణలో చిన్నారుల ముస్తాబయ్యారు. పాఠశాల సహోపాధ్యాయులు సంతోష్, అంగన్‌వాడీ టీచర్ దుర్గా, ఆయా లక్ష్మీ, అజ్మత్, ఆశావర్కర్లు విద్యార్థును అభినందించారు.

కామారెడ్డిరూరల్ : మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నర్సన్నపల్లి, చిన్నమల్లారెడ్డి, లింగాయిపల్లి, క్యాసంపల్లి, ఉగ్రవాయి, గర్గుల్, ఇస్రోజివాడి తదితర గ్రామాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. జవహర్‌లాల్ నేహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ముందు విద్యార్థులకు నిర్వహించిన పోటీలకు సంబంధించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని హన్మాజీపేట్, ఇబ్రహీంపేట్, కోనాపూర్ గ్రామాల్లో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలవడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనాల సుభాష్, పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, గ్రామ శాక అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, వెంకట్‌గౌడ్, జయరాంరెడ్డి, బండి సాయిలు యాదవ్, సంజీవులు పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకాంగ్రెస్ నాయకులు టపాకాయాలు కాల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి రూరల్ : పట్టణకేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు.

మహమ్మద్‌నగర్ : మహమ్మద్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లోక్యానాయక్, గొట్ల నర్సింలు, మహమ్మద్ ఇప్తాకర్, తోట రాజు, సాయాగౌడ్, హరి, భూమయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: బాన్సువాడ ప్రధాన రహదారిపై శుక్రవారం కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, విండో చైర్మన్ సాయికుమార్, తూర్పు రాజు, సంజీవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ చౌరస్తా వద్ద పటాసులు పేల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శిఅబ్రబోయిన స్వామి, నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

లింగంపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ వాహబ్, గోకుల్ సాయిరాం, రఫీక్, ప్రసాద్‌గౌడ్, కౌడ రవి, అశోక్, బాలకిషన్, కిరణ్, సాయికుమార్ నాయకులు ఉన్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్, ఇబ్రహీంపేట్, కోనాపూర్ గ్రామాల్లో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్‌యాదవ్ గెలవడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనాల సుభాష్, పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రాజంపేట,నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని తలమడ్ల గ్రామంలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ శుక్రవారం పరామర్శించారు. తలమడ్ల గ్రామబీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెట్టిగాడి నారాయణ తల్లి, పార్టీ కార్యకర్త చాకలి రాజారాం ఇటీవల మరణించడంతో ఇరుకుటుంబాలను పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, మండల అధ్యక్షుడు బలవంతరావు, గ్రామ అధ్యక్షుడు రాజలింగం, మాజీ ఎంపీటీసీ నర్మాల రాజు, కర్నాల జగదీష్, పార్టీ సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, నర్సింలు, గంగయ్య,వెంకట్‌రెడ్డి,భిక్షపతి పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రాజంపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామాన్ని శుక్రవారం మండల ప్రత్యేకాధికారి అపర్ణ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి, ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో నీటి సమస్యలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మురికికాలువలు, బ్లీచింగ్ సానిటేషన్ చేయాలని పంచాయతీకార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, నాయబ్ తహసీల్దార్ సంతోషి, పంచాయతీ కార్యదర్శి స్వాతి పాల్గొన్నారు.

దోమకొండ ఎంపీవోగా రవి కుమార్

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దోమకొండ ఎంపీవోగా మల్లమ్మరి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్-2 ద్వారా ఆయన నియామకం అయినట్లు తెలిపారు. దోమకొండలో మొట్టమొదటగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆయనకు బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో మనోహర్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆపరేటర్ శ్రీకాంత్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, అంజయ్య, రమేష్, భానుశ్రీ,సౌందర్య, స్నేహ, పద్మ, శ్రీనివాస్, ఫీల్ అసిస్టెంట్లు, అంజాగౌడ్, పరశరాంగౌడ్, సత్యం, లింగం, బాల్‌నర్సు, రత్నకర్,యాదవరెడ్డి, శంకర్, పంచాయతీ ఆపరేటర్‌లు వెంకటేష్, శ్రీకాంత్, కార్యాలయ పాల్గొన్నారు.

వణికిస్తున్న చలి

(5వ పేజీ తరువాయి)

అవస్థలు పడుతున్నారు.

మూడు మండలాల్లో 9.4 ఉష్ణోగ్రత

జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రత 11 డిగ్రీల వరకు నమోదవుతోంది. నసురుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవునిపల్లి, గాంధారి, బీబీపేట మండల కేంద్రాల్లో గడిచిన 24 గంటల్లో 9.4 ఉష్ణోగ్రత నమోదైంది. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో 9.5, జుక్కల్ 9.7, మద్నూర్ మండలం మేనూర్, గాంధారి మండలం రామలక్ష్మణ్‌పల్లి, మాచారెడ్డి మండలం లచ్చాపేటలలో 9.8, డోంగ్లీ, గాంధారి మండలం సర్వాపూర్‌లో 9.9, పాల్వంచ మండలం ఎల్పుగొండ, బీర్కూర్‌లలో 10.1, నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో 10.5, బిచ్కుంద మండలం పుల్కల్‌లో 10.7, లింగంపేట, బిచ్కుంద, రామారెడ్డి మండల కేంద్రాల్లో 10.8, భిక్కనూరు మండల కేంద్రంలో 11, ఎల్లారెడ్డి మండలం మాచాపూర్‌లో 11.1, పాల్వంచ మండలం ఇసాయిపేట, దోమకొండ మండల కేంద్రంలో 11.3, మహ్మద్‌నగర్ మండలం ముక్తాంపూర్‌లో 11.4, పిట్లం, నిజాంసాగర్ మండలం హసన్‌పల్లి, బాన్సువాడ మండలం కోల్లూర్లలో 11.1, కామారెడ్డి 11.2, మద్నూర్ మండలం మెనూర్‌లో 12.4 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

వైరల్ జ్వరాల భారిన పడుతున్న ప్రజలు

చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు వైరల్‌ఫీవర్ భారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. చిన్నారులు న్యూమోనియాకు గురై ఆసుపత్రిలో చికిత్సలు తీసుకుంటున్నారు. చలితీవ్రత వల్ల వృద్ధులు, చిన్నారులు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదనే వైద్యులు సూచనలు చేస్తున్నారు. ఎముకలు కొరికే చలి వల్ల రక్తం గడ్డకట్టే పరిస్థితులు ఉండనున్న నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు బయటకు రాకపోవడమే మంచిదని ఏ మాత్రం అస్వస్థతకు గురైన వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

పత్తి రైతుకు...'కపాస్' కష్టం

(5వ పేజీ తరువాయి)

పెద్దకొడప్‌గల్, పిట్లం, జుక్కల్, గాంధారి, సదాశివనగర్, రాజంపేట్, తాడ్వాయి మండలాల్లో వేల ఎకరాల్లో పంటను సాగు చేసిన రైతులు ఉన్నారు. ఈ రైతులంతా పేద, మధ్య తరగతి వారే. వీరికి అండ్రాయిడ్ ఫోన్లు చాలా మందికి లేవు. ఉన్న వారికేమో కపాస్ యాప్ ఇన్‌స్టాల్‌పై అవగాహన లేకపోవడం, ఇన్‌స్టాల్ చేసుకున్న స్లాట్ బుక్ చేసుకోవడం రాకపోవడంతో పత్తి అమ్మకాల్లో సమస్య ఎదురవుతోంది. మారుమూల గ్రామాల్లో సెల్ సిగ్నల్ సరిగా లేకపోవడంతో యాప్ ఇన్‌స్టాలేషన్, స్లాట్ బుకింగులకు సిగ్నల్ ఉన్న ప్రాంతానికి రావాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. యాప్ సమస్యతో పాటు తేమ శాతం ఎక్కువగా ఉందని, పత్తి నాణ్యత లేదని, ఎకరాకు 7 క్వింటాళ్ల వంటి కారణలతో రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రావడం లేదు.

పత్తి కొనుగోళ్లకు 7 కేంద్రాలు

జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 31వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. ఇప్పటికే రైతులు పత్తితీత చేపడుతుండడమే కాకుండా పంటను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. అయితే అధికార యంత్రాంగం సైతం కొనుగోళ్లకు 7 కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటితో పాటు పత్తి జిన్నింగ్ మిల్లులు కూడా ఉన్నాయి. ఇందులో నాలుగు కేంద్రాలకు పత్తి కొనుగోళ్లకు అనుమతులు జారీ చేశారు. నాణ్యత ఉన్న పత్తిని క్వింటాలుకు మద్దతు ధరకు రూ.8,110లకు కొనుగోళ్లు చేపడుతున్నారు. అయితే కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి మాత్రమే సీసీఐ కేంద్రాల్లో చేపడుతున్నారు. సర్వర్ సకాలంలో పని చేయకపోవడం, యాప్‌పై రైతుల్లో అవగాహన లేకపోవడంతో పత్తి కొనుగోళ్లు అంతంత మాత్రంగా సాగుతున్నాయి.

ఇసుక మేటలు తొలగించాలి

తాడ్వాయి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇటీవల వర్షాలకు పంటచేలల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను ఉపాధిహామీ కింద తీసివేయాలని మండల ప్రత్యేక అధికారి సీపీవో రఘునందన్ అన్నారు. ఈ మేరకు ఆయన తాడ్వాయి మండలంలోని సంతాయిపేట్ గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల చేలల్లో వేసిన ఇసుక మేటలను ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించి పరిస్థితిని గమనించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద పంటచెల్లో పేరుకుపోయిన ఇసుకమేటలను తీసివేయచ్చని, అందరూ పూర్తిస్థాయిలో వాటిని తీసేయాలని కోరారు.

మన మహిళా సంఘాలు ఆదర్శం

(5వ పేజీ తరువాయి)

సద్వినియోగం, చెల్లింపులు, ఇతర కార్యక్రమాలను ఆయా రాష్ట్రాల్లో అమలు చేయడానికి బృందం సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు.

సంఘాల పనితీరును పట్ల ప్రశంసలు....

కామారెడ్డి జిల్లాలోని 17,046 స్వయం సహాయక మహిళా సంఘాలు ఉండగా 1,78,227మంది సభ్యులు ఉన్నారు. ప్రతి మండలంలో ఎస్‌హెచ్‌జీల సభ్యులు ప్రతి నెలా కొంత పొదుపు చేసుకోవడం, బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం కుట్టుట, పెరటి కోళ్ల పెంపకం, గిర్నీలు, బట్టల దుకాణాల ఏర్పాటు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, క్యాంటీన్ల ఏర్పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇతరితర పథకాలను, కార్యక్రమాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. కాగా ప్రతి ఎస్‌హెచ్‌జీలో సక్రమంగా రికార్డుల నిర్వహణ, ప్రతి నెలా నిర్ణయించుకున్న తేదిరోజు సభ్యుల సమావేశం, పొదుపు డబ్బులు, సభ్యులు తీసుకున్న రుణాలకు సంబంధించిన డబ్బుల వసూళ్లు, బ్యాంకుల్లో సక్రమంగా రుణాలు, పొదుపు చెల్లించడం, సంఘంలో సభ్యులందరూ ఐక్యంగా ఉండి సమీష్టిగా ముందుకు సాగడంతో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు అధికారులతో పాటుగా ఇతర రాష్ట్రాల ప్రతినిధుల ప్రశంసలు అందుకుంటున్నారు.

సంఘాల ఏర్పాటుకు కృషి

మహిళా సంఘాలతో పాటుగా ప్రభుత్వం కిశోర బాలికల సంఘాలు, వృద్ధుల సంఘాల ఏర్పాటును ప్రోత్సహిస్తుండటంతో జిల్లాలో కిశోర బాలికలు, వృద్ధుల సంఘాల ఏర్పాటుకు ఏపీఎంలు, సీసీలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు గ్రామాల్లో, పాఠశాలల్లో పర్యటిస్తూ కిశోర బాలికల, వృద్ధుల సంఘాలను ఏర్పాటు, ఆవశ్యకతను వివరిస్తూ సంఘాలుగా ఏర్పడేందుకు కృషిచేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఆయాగ్రామాల్లో కిశోర బాలికల, వృద్ధుల సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు వృద్ధుల సంఘాలు 80వరకు, కిశోర బాలికల సంఘాలు 45 వరకు ఉన్నాయి. సంఘాల ఏర్పాటుతో కిశోర బాలికలకు సమాజంలో మంచి, చెడుతో పాటుగా క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవాటు చేయాలని, వృద్ధులకు ఒంటరిగా ఉన్నామనే ఆలోచనలను దూరం చేయడంతో పాటుగా మానసిక వ్యథకు గురికాకుండా ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నారు.

ఇతర రాష్ట్రాల బృందాల పరిశీలన..

కామారెడ్డి జిల్లాలోని ఆయామండలాల్లో విజయవంతగా కొనసాగుతున్న మహిళా సంఘాలను మహారాష్ట్ర, పంజాబ్, ఒడిశా, పచ్చిమ బెంగాల్, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, అస్సాం, బిహార్, డిల్లీ, చత్తీస్‌గడ్, కేరళతో పాటుగా పలు రాష్ట్రాల బృందం సభ్యులు పలుమార్లు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని ఎస్‌హెచ్‌జీలలోని సభ్యులు తీసుకున్న రుణాలను ఏ విదంగా సద్వినియోగం చేసుకుంటున్నారు, తీసుకున్న రుణాల చెల్లింపు, సమావేశాలు, పొదుపు, ప్రభుత్వ పథకాలను ఏ విదంగా సద్వినియోగం చేసుకుంటున్నారు, బుక్ కిపింగ్ తదితర అంశాలను వారు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీల, సిబ్బంది పనితీరు పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు.

అక్రమాలకు చెక్ పెట్టేలా ప్రత్యేక కార్యాచరణ...

జిల్లాలో మహిళా సంఘాలు ఆదర్శంగా కొనసాగుతున్న కొన్నిచోట్ల అక్రమాలు నెలకొంటున్నాయి. సభ్యులకు తెలియకుండా లోన్లు తీసుకోవడం, సభ్యులు చెల్లిస్తున్న డబ్బులను సరిగా బ్యాంకుల్లో చెల్లించకుండా స్వంతానికి వాడుకోవడం వంటివి చేస్తూ సంఘాలకు చెడ్డపేరును తీసుకోస్తున్నారు. దింతో ఇలాంటి వాటిని అరికట్టేందుకు డీఆర్‌డీవో సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అలాంటి వారికి చెక్ పెడుతున్నారు.

రుణాలను వినియోగించుకుంటున్నారు : రాజయ్య డీపీఎం...

సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను ఎస్‌హెచ్‌జీ సభ్యులు సక్రమంగా సకాలంలో చెల్లిస్తున్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దింతో జిల్లాలోని ఎస్‌హెచ్‌జీలలో రుణాల స్వీకరణ, చెల్లింపులు, బుక్ కిపింగ్ తదితర విషయాలను తెలుసుకోవడానికి ఇరత రాష్ట్రాల బృందం సభ్యులు సంఘాలను పర్యటిస్తున్నారు.

- **జిల్లాలో 17,046 సంఘాలు..**
- **డీపీఎం శ్రీనివాస్...**

జిల్లాలో ప్రస్తుతం 17,046 మహిళా సంఘాలు ఉండగా 1,78,227మంది సభ్యులు ఉన్నారు. కొత్తగా వికలాంగులు, కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటివరకు వికలాంగుల సంఘాలు పాతవి, కొత్తవి కలిపి 80 సంఘాలు ఉండగా కిశోర బాలికల సంఘాలు 45 సంఘాలు ఉన్నాయి. మరిన్ని కొత్త సంఘాల ఏర్పాటుకు తమ సిబ్బందితో కలిసి కృషిచేస్తున్నాం.

- **అధికారుల ప్రోత్సాహం మరువలేనిది...**

రాజమణి.. సమాఖ్య అధ్యక్షురాలు, భిక్కనూరు

మహిళా సంఘాల అభివృద్ధిలో తమ అధికారులు, సిబ్బంది ప్రొత్సాహం మరువలేనిది. సంఘాల సభ్యులతో ఎల్లప్పుడూ సమావేశాలు నిర్వహిస్తూ సంఘాల అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇస్తుంటారు. తమ సంఘాల్లోని సభ్యులు రుణాలను తీసుకుని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకుని ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. ప్రతినెలా అనుకున్న తేది రోజున తప్పకుండా సంఘం సమావేశం నిర్వహించుకుని నెలవారి వసూళ్లు, పొదుపుతో పాటుగా సంఘం లావాదేవీలను చూసుకుంటాం. తమ సంఘాలలో చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకోవడానికి ఇతర రాష్ట్రాల బృందం సభ్యులు వస్తుంటారు, వారికి తాము చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తుంటాం.

ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్

దోమకొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దోమకొండ ఎంపీడీవోగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఇక్కడ ఎంపీవో,ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఆయనను దోమకొండ ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన దోమకొండ ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కె- ర్యాంప్
ప్రియ 35- బాహుబలి (ది ఎపిక్)
దర్శన్- జటాధర

బాన్సువాడ

మహేశ్వరి జటాధర
వెంకటేశ్వర మాస్ జాతర

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230